# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 128 | పేజీలు: 5 | వెల: రూ.4/- | సోమవారం 5 జనవరి 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


### తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో
# ఎన్డీయేదే విజయం
### కేంద్రమంత్రి అమిత్ షా ధీమా

చెన్నై జనవరి 4 (నమస్తే ఉదయం) తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో ఈ ఏడాది జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయేదే విజయమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడులోని పుదుకోట్టై జిల్లా పల్లత్తివయల్ ప్రాంతంలో ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అవినీతికి మారుపేరుగా మారిందని, ఇక్కడి మంత్రులపై అవినీతి కేసులున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఏ పని చేయాలన్నా 20 శాతం కమీషన్ డీఎంకే నేతలకు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.

### పోలవరం-నల్లమలసాగర్‌పై
# సమర్థ వాదనలు వినిపించండి
### 'సుప్రీం' న్యాయవాది సింఘ్వీకి సూచించిన సీఎం రేవంత్‌రెడ్డి
### ముంబయి వెళ్లి ఆయనతో భేటీ అయిన సీఎం, మంత్రి ఉత్తమ్
### సుప్రీంకోర్టులో నేడు విచారణకు రానున్న కేసు



**ముంబయి, జనవరి 4 (నమస్తే ఉదయం)**

గోదావరిపై ఏపీ తలపెట్టిన పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టును (పీఎన్ఎల్‌పీ) అడ్డుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సీనియర్ న్యాయ నిపుణులతో చర్చలు జరిపింది. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్ నుంచి ముంబయి వెళ్లారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పీఎన్ఎల్‌పీపై గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. ప్రభుత్వం తరఫున సమర్థ వాదనలు వినిపించాలని సింఘ్వీకి సీఎం సూచించారు. అవసరమైన అన్ని ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలంటూ నీటిపారుదల ఇంజినీర్లను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. న్యాయనిపుణులతో భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు.

**అనుమతులు లేకుండా నిర్మాణం**

పోలవరం ప్రాజెక్టు నుంచి ..మిగతా 2లో

## చంద్రగ్రహణం కారణంగా శ్రీవారి ఆలయం మూత



2



## హరీష్ రావు గుంటనక్క
### కవిత సంచలన వ్యాఖ్యలు

2




# రావుగారి దీవెన మధురమేనా
### మొక్కుబడి సారం.. ఫారమేనా..
### పటాన్ చెరులో 'ఆదర్శ' రాజకీయం సాగేనా..!

**పటాన్ చెరు, జనవరి 4 (నమస్తే ఉదయం)**

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పటాన్ చెరు రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఇటీవల జరుగుతున్న పరిణామాలు గురించి కాస్త నిశితంగా గమనిస్తే ప్రతిపక్ష పార్టీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతూ అనేక ఊహాగానాలకు తెర లేపుతున్నాయి. పటాన్ చెరు ప్రధమ పౌరుడు పార్టీ బి ఫారం పై గెలిచి అసెంబ్లీలో మూడోసారి అడుగు పెట్టి తన సత్తా నిరూపించుకున్నారు.అంతవరకూ వ్యవహారం సజావుగానే సాగుతూ వచ్చింది. ఎప్పుడైతే నియోజకవర్గ ప్రధమ పౌరుడు ముఖ్యమంత్రిని కలిసారో అప్పటినుండి ఆయన ఏ పార్టీలో ఉన్నారో తెలియని గందరగోళ పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రతిపక్ష పార్టీ శ్రేణులు అయోమయ స్థితిలో పడ్డారు. ఈనేపథ్యంలో ఆ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ సమన్వయకర్త "ఆదర్శ"వంతంగా పార్టీ కార్యకలాపాలు నిర్వహించేందుకుగానూ నియమించారు. నియోజకవర్గ ప్రధమ పౌరుడు పై పార్టీ ఫిరాయింపుల పిర్యాదు రావడంతో స్పీకర్ నిర్ణయంపై ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల ప్రచారం సమయంలో మాజీ మంత్రి పాల్గొన్న సభలో పటాన్ చెరు ప్రజాప్రతినిధి సోదరుడు ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆయన రాకను స్వాగతిస్తూ పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. అప్పటినుండి ఆ పార్టీలో ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఇంతలో ప్రజాప్రతినిధిపై అనర్హత వేటుపై స్పీకర్ నిర్ణయం వెలువడింది. ఆయన పోటీ చేసి గెలుపొందిన పార్టీ సభ్యుడిగానే గుర్తిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. కానీ ప్రతిపక్ష పార్టీ అధిష్టానం మాత్రం గెలుపొందిన ప్రజాప్రతినిధిని తిరిగి పార్టీలోకి ఆహ్వానించే పరిస్థితి కనిపించడం లేదు అనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆ ప్రజాప్రతినిధి సోదరుడు ఇటీవల మాజీ మంత్రిని కలిసి ఆశీస్సులు తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీలో "మొక్కు" బడిగా కాకుండా ఆయనకు సముచిత స్థానం ఉంటుందని హామీ వచ్చినట్లుగా విశ్వసనీయంగా తెలుస్తోంది. దీంతో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తగా వ్యవహరించి ఇంతకాలం పార్టీ నిర్దేశించిన కార్యక్రమాల్లో పాల్గొంటూ, పార్టీ శ్రేణుల్లో స్ఫూర్తి నింపుతూ, వ్యయప్రయాసలకు తట్టుకుని పార్టీకి "వెన్ను"దన్నుగా, "ఆదర్శవంతంగా" నిలిచిన నేత పరిస్థితి అయోమయంలో పడింది. మాజీ మంత్రి ఆశీస్సులు తీసుకోవడం వెనుక, సముచిత స్థానం ఉంటుందని ఇచ్చిన హామీ వెనుక ఏదో 'ఫార్ములా" దాగి ఉందనే విషయం అధిష్టానం చెప్పకనే చెప్పింది అని పార్టీ శ్రేణుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ముగిసిన పంచాయితీ ఎన్నికల ఫలితాలు, రానున్న మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో పటాన్ చెరు రాజకీయాలు మరింత ఉత్కంఠగా ఉంటాయనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

# 'నదీ జలాలు-కాంగ్రెస్ ద్రోహాలు'
### హరీశ్ రావు ప్రెజెంటేషన్
### తెలంగాణను ఏపీలో కలిపి మరణ శాసనం రాసిందే కాంగ్రెస్ పార్టీ
### పాలమూరుకు కాంగ్రెస్, టీడీపీ చేసిన ద్రోహాలను రేవంత్‌రెడ్డి కొనసాగిస్తున్నారు



**హైదరాబాద్, జనవరి 4 (నమస్తే ఉదయం)**

శనివారం అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కట్టుకథలు, రేవంత్ రెడ్డి పిట్టకథలు చెప్పారని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కాంగ్రెస్ అని, తెలంగాణ నీటి హక్కులను కాపాడింది కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వమని నొక్కి చెప్పారు. పీపీటీ ఇచ్చేది రాజకీయాల కోసం కాదన్న ఆయన, ప్రజల కోసం సాక్ష్యాధారాలతో వివరిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ భవన్‌లో 'నదీ జలాలు-కాంగ్రెస్ ద్రోహాలు' పేరిట హరీశ్ రావు ప్రెజెంటేషన్ ఇచ్చారు.

హైదరాబాద్ సొంత రాష్ట్రంగా ఉండి ఉంటే ప్రాజెక్టులు పూర్తయ్యేవని, తెలంగాణను ఏపీలో కలిపి పాలమూరుకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో గోదావరి పరివాహక ప్రాంతం 79 శాతం ఉంటే, మనకు ఇచ్చేది 15 శాతమేనని గుర్తు చేశారు. తెలంగాణలో కృష్ణా పరివాహక ప్రాంతం 69 ఉంటే, మనకు వచ్చింది 34 శాతమే అన్నారు. విభజన చట్టంలో కూడా తెలంగాణకు కాంగ్రెస్ ద్రోహం చేసిందని ధ్వజమెత్తారు.

రాష్ట్ర విభజనలో పాలమూరు, డిండి ప్రాజెక్టను చట్టంలో కల్పించకుండా ..మిగతా 2లో

### ఒలింపిక్స్-2036 నిర్వహణకు
# భారత్ సన్నద్ధం
### ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, జనవరి 4 (నమస్తే ఉదయం)**

ఒలింపిక్స్-2036 క్రీడలను నిర్వహించేందుకు భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత పదేళ్లలో అంతర్జాతీయ క్రీడలకు భారత్ వేదికగా నిలిచిందన్నారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల ప్రారంభోత్సవంలో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.గత దశాబ్ద కాలంలో భారత్‌లో 20కిపైగా అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించామని గుర్తుచేశారు. అండర్ -17 ఫిఫా వరల్డ్‌కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్ వంటి అంతర్జాతీయ ఈవెంట్లకు భారత్ విజయవంతంగా ఆతిథ్యం ఇచ్చిందన్నారు. 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని తెలిపారు. 2036లో ఒలింపిక్ క్రీడల కోసం భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని చెప్పారు. భారత్ అభివృద్ధి వృత్తాంతాన్ని ప్రధాని మోదీ వాలీబాల్ ఆటతో పోల్చారు. ఏ విజయమైనా ఒక్కరి వల్ల సాధ్యం కాదనే విషయాన్ని ఈ క్రీడ తెలియజేస్తుందని,



మన సమన్వయం, విశ్వాసం, జట్ల సంసిద్ధతపైనే మన విజయం ఆధారపడి ఉంటుందన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యత ఉంటుందని, వాటిని నెరవేర్చినప్పుడే మనం విజయం సాధిస్తామన్నారు.

జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 58 జట్లకు చెందిన వెయ్యికిపైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ పోటీలతో వారణాసి నగరం జాతీయ స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా మారుతుందని వాలీబాల్ ఛాంపియన్‌షిప్ నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రియాంక గాంధీకి కీలక బాధ్యతలు
### అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం!
### కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీకి ప్రియాంక గాంధీ సారథ్యం

**న్యూఢిల్లీ, జనవరి 4 (నమస్తే ఉదయం)**

అసోం అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ ఇప్పటి నుంచే సన్నద్ధం అవుతోంది. తాజాగా అభ్యర్థుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన స్క్రీనింగ్ కమిటికీ కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీని ఛైర్‌పర్సన్‌గా నియమించింది. ఈ ఏడాది ప్రథమార్ధంలో ఎన్నికలు జరగనున్న 5 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కోసం స్క్రీనింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఏఐసీసీ ..మిగతా 2లో

## పోలవరం-నల్లమలసాగర్‌పై

# సమర్థ వాదనలు వినిపించండి

**మొదటి పేజీ తరువాయి...**

బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్ లేదా నల్లమలసాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు చేపడుతోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ సుప్రీంకోర్టుకు విన్నవించింది. దీనికి ఎలాంటి అనుమతులు లేవని పేర్కొంది. ఈ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథరిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధం అని పేర్కొంది. 'దీనిపై తెలంగాణ.. కేంద్రానికి పలు అభ్యంతరాలను తెలిపింది. వీటిని పరిగణనలోకి తీసుకోకుండా నల్లమలసాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును (పీఎఫ్ఆర్) కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని తెలిపింది. దీనికి సంబంధించి



ఎటువంటి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జల సంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరింది" అని రిట్‌పిటిషన్‌లో పేర్కొంది.

**డీపీఆర్‌పై ముందుకెళ్లకుండా చూడాలి**

అభ్యంతరాలు చెబుతున్నా కేంద్ర జల సంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా పోలవరం-నల్లమలసాగర్ లింక్‌కు సంబంధించి ప్రాజెక్టు సమగ్ర నివేదిక (డీపీఆర్) తయారీకి ఏపీ ప్రభుత్వం సిద్ధపడుతోందని పిటిషన్‌లో తెలంగాణ తెలిపింది. డీపీఆర్‌పై ఆ రాష్ట్రం ముందుకు వెళ్లకుండా చూడాలని కోరింది. ఏపీ నిర్మిస్తున్న లింక్ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు జారీ చేయకుండా, కేంద్రం నుంచి ఎటువంటి ఆర్థిక సాయం అందించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టును కోరింది

# ప్రియాంక గాంధీకి కీలక బాధ్యతలు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం రాత్రి ప్రకటించారు. అందులో భాగంగా అసోం, బంగాల్, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి కోసం కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో కమిటీలో నలుగురు సభ్యులు చొప్పున ఉంటారని పేర్కొన్నారు. అందులో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అయిన ప్రియాంక గాంధీని అసోం కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నియమించినట్లు పేర్కొన్నారు.

**గెలుపే లక్ష్యంగా!**

కాగా, ఈసారి కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలతో పొత్తుపెట్టుకొని అసోంలో బీజేపీ నుంచి అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే చాలా పకడ్బందీగా స్క్రీనింగ్ కమిటీలో ప్రియాంక గాంధీతోపాటు, ఆమె సన్నిహితులైన లోక్ సభ ఎంపీలైన ఇమ్రాన్ మసూద్, సప్తగిరి శంకర్ ఉలక, సిరివెళ్ల ప్రసాద్ లను సభ్యులుగా నియమించింది.

కేరళ స్క్రీనింగ్ కమిటీకి కాంగ్రెస్ సీనియర్ నేత మధుసూదన్ మిస్త్రీని ఛైర్మన్‌గా నియమించారు. ఈ కమిటీలో రాజ్యసభ ఎంపీలు సయ్యద్ నసీర్ హుస్సేన్, నీరజ్ డాంగి, అభిషేక్ దత్ సభ్యులుగా ఉన్నారు.

తమిళనాడు, పుదుచ్చేరి కమిటీలకు ఛత్తీస్‌గఢ్ మాజీ ఉపముఖ్యమంత్రి టీఎస్ సింగ్ డియో ఛైర్మన్‌గా ఉన్నారు. ఇందులో యశోమతి ఠాకూర్, జి.సి. చంద్రశేఖర్, అనిల్ కుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నారు.

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీకి బి.కె. హరిప్రసాద్ నేతృత్వం వహిస్తారు. ఆ కమిటీలో మహమ్మద్ జావేద్, మమతా దేవి, బి.పి.సింగ్‌లు సభ్యులుగా ఉన్నారు.

సంబంధిత రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు/ ఇన్‌ఛార్జ్‌లు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్‌పీ నాయకులు, ఏఐసీసీ కార్యదర్శులు పదవి రీత్యా తమ తమ రాష్ట్రాల స్క్రీనింగ్



కమిటీలో సభ్యులుగా ఉంటారు.

**త్వరలోనే ఎన్నికలు?**

కేరళ, బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి, అసోం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు మరికొద్ది నెలల్లో జరగనున్నాయి. అయితే 126 మంది సభ్యులున్న అసోం అసెంబ్లీకి ఈ ఏడాది మార్చి - ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

**చేతులు కలిపిన విపక్ష పార్టీలు**

ప్రస్తుతం అసోంలో బీజేపీ అధికారంలో ఉంది. దాని నుంచి అధికారం చేజిక్కించుకోవడానికి, కాంగ్రెస్, సీపీఐ(ఎం), రైజోర్ దళ్, అసోం జాతీయ పరిషత్ (ఏజేపీ), సీపీఐ, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, జాతీయ దళ్-అసోం (జేడీఏ), కర్బీ ఆంగ్లాంగ్‌కు చెందిన ఆల్ పార్టీ హిల్ లీడర్స్ కాన్ఫరెన్స్ (ఏపీహెచ్‌ఎల్‌సీ) పార్టీలు చేతులు కలిపాయి. ఆ పార్టీలన్నీ కలిసి ఒకే వేదిక నుంచి అసోం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నాయి.

అసోం అసెంబ్లీలో మొత్తం 126 స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం బీజేపీకి 64 మంది సభ్యులు ఉండగా, దాని మిత్రపక్షాలపై ఏజీపీకి 9, యూపీపీఎల్‌కు 7, బీపీఎఫ్‌కు 3 సభ్యులు ఉన్నారు. ఇక, విపక్ష శిబిరంలో కాంగ్రెస్‌కు 26, ఏఐయూడీఎఫ్‌కు 15, సీపీఐ(ఎం)కు 1 ఎమ్మెల్యే ఉన్నారు. వీరితోపాటు ఒక స్వతంత్ర శాసన సభ్యుడు కూడా అసోం అసెంబ్లీలో ఉన్నాడు.

తమిళనాడులో ప్రస్తుతం స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే అధికారంలో ఉంది. అక్కడ పాగా వేయడానికి ఓ పక్క బీజేపీ గట్టి ప్రయత్నాలే చేస్తోంది. అయితే ప్రముఖ సినీ నటుడు, టీవీకే పార్టీ అధినేత అయిన విజయ్ మాత్రం, కాంగ్రెస్‌తో పొత్తుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే కాంగ్రెస్‌కు అది చాలా ప్లస్ పాయింట్ అయ్యే అవకాశం ఉంది.

కేరళలో పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ అధికారంలో ఉంది. అయితే ఇటీవల జరిగిన లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో బీజేపీ కీలక స్థానాల్లో విజయం సాధించి, మంచి ఊపుమీద ఉంది. అందువల్ల కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి ఇప్పటి నుంచే రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం సన్నద్ధం అవుతోంది.

ప్రస్తుతం పుదుచ్చేరిలో ఎన్.రంగస్వామికి చెందిన ఎన్ ఆర్ కాంగ్రెస్, బీజేపీల సంకీర్ణ ప్రభుత్వం ఉంది. అయితే డీఎంకే, కాంగ్రెస్‌ల కూటమి ఇక్కడ చాలా బలమైన ప్రతిపక్షంగా ఉంది. అందుకే ఈసారి అధికారం చేజిక్కించుకోవాలని ముందు నుంచే వ్యూహాలు రచిస్తోంది.

బంగాల్‌లో ప్రస్తుతం మమత బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. బీజేపీ ఇక్కడ చాలా బలంగా ప్రజల్లో దూసుకుపోతోంది. మరి కాంగ్రెస్ అక్కడ తన ప్రభావం చూపగలుగుతుందో, లేదో చూడాలి.

# చంద్రగ్రహణం కారణంగా శ్రీవారి ఆలయం మూత



**తిరుమల, జనవరి 4 (నమస్తే ఉదయం)**

చంద్రగ్రహణం కారణంగా మార్చి 3న తిరుమల శ్రీవారి ఆలయాన్ని మూసివేస్తున్నట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. ఆ రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 7.30 గంటల వరకు తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సుమారు 10.30 గంటల పాటు మూసివేయనున్నట్లు పేర్కొన్నారు. మార్చి 3న సాయంత్రం 3.20 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 6.47 గంటలకు పూర్తవుతుందని చెప్పారు. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం జరుగుతుందని, అదే రోజు సాయంత్రం 7.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారని తెలిపారు. ఆ తర్వాత రాత్రి 8:30గంటల నుంచి ఆలయం పున' ప్రారంభవుతుంది.

**ఆర్జితసేవలు రద్దు**

చంద్రగ్రహణం కారణంగా మార్చి 3న అష్టదళ పాద పద్మారాధన సేవ, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని తిరుమల యాత్రకు ప్లాన్ చేసుకోవాలని భక్తులకు సూచించారు.



# హరీష్ రావు గుంటనక్క

**హైదరాబాద్, జనవరి 4 (నమస్తే ఉదయం)**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సూర్యాపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అసెంబ్లీ బహిష్కరణ నిర్ణయంపై హరీశ్ రావును లక్ష్యంగా చేసుకున్నారు.

వ్యక్తిగతంగా హరీశ్ రావును ఒక మాట అన్నందుకే అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తారా అని కవిత ప్రశ్నించారు. "ఆ అంశంపై వాకౌట్ చేసి, మళ్లీ సభకు రావొచ్చు కదా? బీఆర్ఎస్‌లో హరీశ్ ఓ గ్రూపును తయారు చేస్తున్నారు. బయట సభలు పెడుతూ చట్టసభల్లో మాట్లాడే అవకాశాన్ని వదులుకోవడం సరైంది కాదు" అని ఆమె వ్యాఖ్యానించారు. హరీశ్ ధనదాహం కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ప్రాజెక్టును మార్చారని, ఆయన నిర్ణయాలతో సాగునీటి ప్రాజెక్టులకు తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు.

అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత విమర్శలు చేశారు. ప్రతిపక్షం లేని సభలో కృష్ణా జలాలపై ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. గత ప్రభుత్వాన్ని నిందించడంపై ఉన్న శ్రద్ధ, కృష్ణా నీటి వాటాలపై చర్చ జరపడంలో లేదని విమర్శించారు. తెలంగాణకు చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక చేపడుతున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదాను రద్దు చేయాలని, ఆల్మట్టి డ్యాం ఎత్తు తగ్గించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని కవిత డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా నీటి సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ఆమె ప్రశ్నించారు.



## పద్మశాలీలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో ముందుండాలి: మ్యాడం బాబురావు

మల్కాజ్గిరి జనవరి 4(నమస్తే ఉదయం)పద్మశాలీలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రాణించాలని మ్యాడం బాబురావు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ అఖిల భారతీయ యునైటెడ్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాడశీ బాబురావు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజకుమార్ ,ప్రముఖ సంఘ సేవకుడు, అన్నదాత, తాటికొండ పట్టాభి, అల్వాల్ మండల పద్మశాలి అధ్యక్షులు బి ఎన్ రమేష్, డాక్టర్ ఋషి పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో ముందుండాలని ఆయన సంఘం సభ్యులకు పిలుపునిచ్చారు. 11 సంవత్సరాలుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరుగుతుందని అన్నారు. దీనికి నాలుగు పిల్లర్లుగా బాబురావు, పట్టాభి, బి ఎన్ రమేష్, డాక్టర్ ఋషి ల కృషి ఎంతైనా ఉన్నది అని, కొనియాడారు. సంఘటితంగా ఉండి పద్మశాలి భవన్ ను ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ, జనార్ధన్, జ్యోతి, శ్రీనివాస్ లక్ష్మనారాయణ, భూమేశ్వర్ రమేష్ ,విశ్వనాథం, లక్ష్మ నరసయ్య, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారంలో యధావిధిగానే పోలీసు సేవలు


**ఇన్స్పెక్టర్ ఎం రవీందర్ రెడ్డి**



పటాన్ చెరు, జనవరి 4 (నమస్తే ఉదయం): ఇటీవల మూడు రోజుల పాటు బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో సేవలకు కలిగిన అంతరాయానికి తెరపడింది. జనవరి 1 తేదీ నుంచి జనవరి 3 వరకూ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిని అమీన్ పూర్ సర్కిల్ పరిధిలోకి మార్పు చేయడం వల్ల మూడు రోజుల పాటు బొల్లారం వాసులకు పోలీసు సేవలు నిలిచిపోయాయి. ఆదివారం ఉదయం నుంచి పోలీసు సేవలు కొనసాగిస్తున్నట్లు బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం రవీందర్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు.

# నదీ జలాలు-కాంగ్రెస్ ద్రోహాలు

**మొదటి పేజీ తరువాయి...**




నష్టం చేశారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు నంబర్-1 విలన్ కాంగ్రెస్సేనని అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చిన రెండేళ్లలోనే కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించి, గోదావరి-బనకచర్లకు రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని దుయ్యబట్టారు. కాళేశ్వరంపై కక్ష కట్టి, పాలమూరుపై పగపట్టారన్నారు. రెండు పిల్లర్లు కుంగితేనే కాళేశ్వరాన్ని పక్కన పెట్టారని ఆక్షేపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు ఎందుకు చేయడం లేదు? అని ప్రశ్నించారు.ఏడున్నర రెట్లు ఎక్కువగా తెచ్చాం : పాలమూరుకు కాంగ్రెస్, టీడీపీ చేసిన ద్రోహాలను రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో కలవక ముందు తెలంగాణలో 16.03 లక్షల ఆయకట్టు ఉందన్నారు. ప్రస్తుతం 48.74 లక్షల ఎకరాల ఆయకట్టును సాధించామని, 2004-14 మధ్య కాంగ్రెస్ 5.71 లక్షల ఎకరాల ఆయకట్టే సాధించిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో 17.24 లక్షల ఎకరాల ఆయకట్టు తెచ్చినట్లు స్పష్టతనిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి ఎస్ఆర్ఎస్‌పీ స్టేజ్-2కు నీళ్లు అందించామన్న ఆయన, కాంగ్రెస్ తెచ్చిన ఆయకట్టు కన్నా ఏడున్నర రెట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు."రాయలసీమ ఎత్తిపోతలను ఆపిందే తానేనని రేవంత్‌రెడ్డి చెప్పారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ జీవో 05.05.2020న వచ్చింది. ప్రాజెక్టు జీవో రాకముందే అపెక్స్ కౌన్సిల్‌లో మేము ఫిర్యాదు చేశాం. రాయలసీమ ఎత్తిపోతల వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతుందని ఆనాడే అభ్యంతరం చెప్పాం. పోతిరెడ్డిపాడు, రాయలసీమ ఎత్తిపోతలపై కేసీఆర్ గట్టి పోరాటం చేశారు. కేసీఆర్ ప్రయత్నాల వల్లే రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆగింది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆపాలని ఏపీ ప్రభుత్వానికి ఆనాడు కేంద్ర ప్రభుత్వం లేఖ రాసింది" -హరీశ్ రావు, మాజీమంత్రిఅపెక్స్ కౌన్సిల్ కేసీఆర్ ఇచ్చిన లేఖలో మొదటి పేరా చదవకుండా రెండో పేరా చదువుతున్నారని హరీశ్ రావు చెప్పారు. పాలమూరు, డిండి ఎత్తిపోత పథకాన్ని కొనసాగిస్తామని, గోదావరిలో మిగులు జలాలపై కూర్చొని మాట్లాడుకుందామని కేసీఆర్ చెప్పారన్నారు. టెలిమెట్రీ పెట్టాలని 2016లోనే అడిగారన్నారు. అపెక్స్ కౌన్సిల్ డాక్యుమెంట్‌లో కావాల్సింది మాత్రమే రేవంత్‌రెడ్డి చెప్తున్నారని పేర్కొన్నారు. 299 టీఎంసీలకు కేసీఆర్ ఒప్పుకున్నారని రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అసెంబ్లీని తప్పుదోవ పట్టించారు : అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు మాట్లాడిన రేవంత్‌రెడ్డి నాలుక కోయాలని హరీశ్ రావు ఘాటు ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసనసభను రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టించారన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రమాణం చేసిన దేవుడినే మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని తెలిపారు. గోదావరి నదిలో నిజాం కాలంలో మనకు దక్కినది 252 టీఎంసీలే అన్నారు. 60 ఏళ్లు గోదావరి నదిలో 265.69 టీఎంసీలు సాధించారన్నారు. బీఆర్ఎస్ హయాంలో 383 టీఎంసీలు సాధించామని చెప్పారు. కాంగ్రెస్, టీడీపీ సాధించిన టీఎంసీల కన్నా ఎక్కువ సాధించినట్లు తెలిపారు. 811 టీఎంసీల్లో 299 టీఎంసీలే నికర జలాలని స్పష్టం చేశారు.తెలంగాణలో కొత్త సాగునీటి ప్రాజెక్టు కట్టాలంటే చాలా అనుమతులు తీసుకోవాలన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా కేసీఆర్ వాటిని అధిగమిస్తూ ప్రాజెక్టులు పూర్తి చేసే ప్రయత్నం చేశారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే కృష్ణా జలాల్లో ఎక్కువ నీళ్లు వాడుకున్నట్లు హరీశ్ రావు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించిన రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. తాను ఇలా మాట్లాడినందుకు తనపై దాడి చేయిస్తారని, అక్రమ కేసులు కూడా పెట్టిస్తారని, ఇవి కాకుండా అవసరమైతే హత్యాయత్నం కూడా చేయిస్తారని అన్నారు. అయినా తాను భయపడబోనని తేల్చి చెప్పారు. వరద బాధితులను పరామర్శించడానికి ఖమ్మం వెళ్తే రాళ్లదాడి చేయించారని ఆక్షేపించారు.

# తోకల శ్రీనివాస్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మైలార్ దేవ్ పల్లి డివిజన్1 బిజెపి అధ్యక్షులు గోదపాండు యాదవ్



రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జ్ తొకల శ్రీనివాసరెడ్డి ను శాలువాతో సత్కరిస్తున్న పాండు యాదవ్

రాజేంద్రనగర్,జనవరి04(నమస్తే ఉదయం) నూతన సంవత్సరం సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి,మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి మైలార్ దేవ్ పల్లి డివిజన్ 1 బిజెపి అధ్యక్షులు గోదపాండు యాదవ్ ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... 2026 ప్రజల సుఖ సంతోషాలతో సంవత్సరం కావాలని,ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాల వెల్లివిరియాలని,సంపద,సమృద్ధి కలుగాలని అయన ఆకాంక్షంచారు.సంవత్సరకాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే విధంగా కృషి చేస్తానని,నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు దీవెనలు అందిస్తారని ఆశిస్తూ తోకల శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో నవయూత్ క్లబ్ అధ్యక్షులు కుమార్ స్వామి,కిరణ్. శివ,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# సగర ఉప్పరిల అభ్యున్నతికి కృషి చేస్తా





### ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

### జిల్లా సగర ఉప్పరి సంఘం జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే

### సగర సంఘం కి అర ఎకరం భూమి, 20 లక్షల రూపాయలు నిధులు సగర సంఘం అభివృద్ధికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

### భగీరథ విగ్రహానికి నా వంతు సహకారం అందజేస్తా..

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 4(నమస్తే ఉదయం) సగర ఉప్పరిల అభ్యున్నతికి కృషి చేస్తానని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని రాంప్రసాద్ బ్యాంక్ లో జోగులాంబ గద్వాల జిల్లా సగర ( ఉప్పరి) సంఘం జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవానికి గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కి జిల్లా అధ్యక్షుడు తిమ్మప్ప శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.సగర ఉప్పరి సంఘం కుల దైవమైన శ్రీ భగీరథు ని చిత్రపటానికి ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి పూలమాలలు వేశారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.సగర ఉప్పరి సంఘం జిల్లా అధ్యక్షుడు , కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.సగర ఉప్పరి సంఘం తరపున ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉప్పరి తిమ్మప్ప భార్య గోకరమ్మ కు ఆర్థిక సహాయం సగర ఉప్పరి సంఘం తరపున మాజీ అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో 2లక్ష రూపాయలు చెక్కును ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... నా గెలుపు కోసం మీరు కూడ నాకు సహాయ సహకారాలు అందించి ఆశీర్వదించి నేను రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. సగర ఉప్పరి సంఘం అభివృద్ధి కొరకు నా వంతుగా నేను ఎల్లప్పుడూ సహకరిస్తాను మీరు కోరినట్టుగా భగీరథుని విగ్రహ ఏర్పాటుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా అర్థ ఎకర భూమి సగర సంఘం భవనం అభివృద్ధి కొరకు త్వరలోనే కేటాయించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. సగర ఉప్పరి సంఘం కూడ రాజకీయంగా బలోపేతం చేసే విధంగా స్థానిక సంస్థలలో నామినేట్ పదవిలో అవకాశం కల్పించడం జరిగింది. భవిష్యత్తులో కూడ రాజకీయంగా ఆర్థికంగా ఎదిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు.సగర ఉప్పరి రిజర్వేషన్ బి సి డి నుండి బి సి ఎ లోకి మార్చడానికి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తానని తెలిపారు.సగర ఉప్పరి సంఘం అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్, నాయకులు అజయ్, వంట భాస్కర్, నాయకులు, ఉప్పరి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# చిన్నపిల్లలను దృష్టిలోపం సమస్యల విముక్తిపై అవగాహన

## హైదర్ గూడలో డెక్కన్ విజన్ ఐకేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరం



రాజేంద్రనగర్,జనవరి04(నమస్తే ఉదయం) అత్తాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ హైదర్గూడ డివిజన్ లోని హైదర్ గూడ గాంధీభవన్ లో ఆదివారం జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరంలో సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.డెక్కన్ విజన్ ఐకేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఉచిత వైద్య శిబిరంలో జర్మన్ టెల్ హాస్పిటల్,సుశీలా నేత్రాలయ మెడికవర్ న్యూహోప్ ఇయర్ రింగ్ సొల్యూషన్,క్లోవ్ డెంటల్ వైద్య సిబ్బంది పాల్గొని ఉచిత వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా ప్రజలను ప్రత్యేకించి చిన్నపిల్లలను దృష్టిలోపం సమస్యల నుంచి విముక్తి కలిగించడానికి అవగాహన కల్పిస్తూ వైద్యులు, స్థానికపుర ప్రముఖులు ప్రత్యేక పోస్టర్లను విడుదల చేశారు.అదేవిధంగా రోగులకు సలహాలు,సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డెక్కన్ విజన్ ఐహాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ సుఫియాతో పాటు వివిధ పార్టీల రాజకీయ నాయకులు,సామాజిక కార్యకర్తలు కొమురయ్య,నల్లింగ్ రమేష్,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సులిగ మహేందర్,మ్యాడమ్ మధుసూదన్, సహదేవరెడ్డి,ఎస్బి హరినాథ్,కమలేకర్ రాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




కార్మికులకు ఈ శ్రమ్ కార్డులను అందచేస్తున్న పుస్తకాల నర్సింగ్ రావు, పానుగంటి పర్వతాలు తదితరులు

# ప్రతి కార్మికుడు కార్మికశాక అందజేసే గుర్తింపు కార్డులు తీసుకోవాలి

### ఈ నెల 18న ఖమ్మంలో జరిగే సీపీఐ 100 సంవత్సరాల వేడుకలలో పాల్గొనాలి

బుద్వేల్, జనవరి 4 (నమస్తే ఉదయం) భవన నిర్మాణ కార్మికులందరు కార్మిక శాఖ అందజేసే గుర్తిం పు కార్డులు తీసుకోవాలని ఏఐటీయుసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు, ఏఐటీయుసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రం గారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్ లు అన్నారు. ఆదివారం బుద్వేల్ లోని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయం లో రాజేంద్రనగర్ మండల సీపీఐ కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజేంద్రనగర్, బుద్వేల్, చింతలె మెట్, హైదర్ గూడ అడ్డాలకు చెందిన 120 మంది కార్మికులకు కార్మిక శాఖ ద్వారా అందజేసే గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.

**హలో కామ్రేడ్.. చలో ఖమ్మం :**

సీపీఐ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఈ నెల 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు, ఏఐటీయుసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు కోరారు. హలో కామ్రేడ్.. చలో ఖమ్మం అనే నినాదంతో ఇంటికో మనిషి.. ఊరుకో బండి తో ఖమ్మం రండి అని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశంలో సీపీఐ ఏర్పడిన తర్వాత రాజరిక వ్యవస్థ కు వ్యతిరేకంగా భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని ఆయన గుర్తు చేశారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసి నిజాం సర్కారును కూలదోసి ప్రజాస్వామ్య పరిపాలన కోసం ఆశువులు బాసిన వీరులు ఎందరో కమ్యూనిస్టులే అని వారు గుర్తు చేసారు. బాంచన్ దొర కాల్మొక్తా అని పిలిచే కాలం నుంచి తలెత్తుకుని తిరిగే కాలం వైపు సమాజం నడిచింది అంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ఫలితమే అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జి.ఆనంద్ గౌడ్, షేక్ షఫీ, జే సదానంద్ గౌడ్ సయ్యద్ ఖాజ. సీహెచ్ నర్సిరెడ్డి, సాబేర్, జి.సత్యం, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# యూరియా అధిక వాడకంతో యువత లో సంతానోత్పత్తి శక్తి తగ్గే ప్రమాదం

### యూరియా చౌక అని ఎక్కువగా వాడకండి: వ్యవసాయ వర్శిటీ వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య



బుద్వేల్, జనవరి 4 (నమస్తే ఉదయం) రాష్ట్రంలోని రైతులు వివిధ పంటలలో శాస్త్రీయ అవసరాలకు మించి 50 నుంచి 100 శాతం అధికంగా యూరియా వాడుతున్నట్లు తెలుస్తుందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. యూరియా అధిక వాడకాన్ని తగ్గించాలని ఆదివారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. యూరియా ఎక్కువగా వాడితే అధిక దిగుబడులు వస్తాయని రైతాంగంలో అపోహ ఉందన్నారు. అది సరి కాదన్నారు. అధికంగా యూరియా వాడకం వల్ల అధిక దిగుబడులు రాకపోగా ఆయా పంట ఉత్పత్తులలో రసాయన అవశేషాలు నిండిపోయి తద్వార మానవ అనారోగ్యానికి దారి తీస్తుందని వివిధ శాస్త్రీయ పరిశోధనలు నిరూపించాయాన్నరు. నేలలో కూడా రసాయన అవశేషాలు పేరుకుపోయి ఉండే అవకాశాలు ఉంటాయన్నారు. తద్వార నేలలోని పోషకాల లభ్యత, నాణ్యత తగ్గిపోతుందన్నారు. అధిక యూరియా వాడకం వల్ల మొక్కల్లో నిరోధక శక్తి తగ్గుతుందన్నారు. చీడపీడల బెడత పెరుగుతుందన్నారు. వాటి నివారణకు అధికంగా క్రిమి సంహకారాలు వాడాల్సి వస్తుందన్నారు. మొక్కలకు నత్రజని అవసరమే కానీ అందుకు ఎక్కువగా యూరియా వాడకం అవసరం లేదన్న విషయాన్ని జానయ్య రైతాంగానికి సూచించారు. అవసరం అయిన మేరకే యూరియా వాడి నేల, నీళ్ల లభ్యత, నాణ్యత లని కాపాడుతు భవిష్యత్ తరాల ప్రయోజనాల పరిరక్షణ కి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

**అధిక యూరియా తో యువత లో సంతానోత్పత్తి శక్తి తగ్గే ప్రమాదం :**

ఇటీవల నిర్వహించిన వివిధ ప్రాథమిక ప్రయోగ ఫలితాల ఆధారంగా అధిక యూరియా తో పండించిన ఆహార పంటల వినియోగం కారణంగా వివిధ జంతువులలో సంతానోత్పత్తి తగ్గుతుందని జానయ్య తెలి పారు. అదే విదంగా యూరియా అధిక వాడకంతో పండిన ఆహార ఉత్పత్తుల వినియోగు వల్ల క్యాన్సర్, కిడ్నీ సంబందింత ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, యువతలోను సుతానోత్పత్తి శక్తి తగ్గే ప్రమాదం పొంది ఉందని జానయ్య ఆందోళన వ్యక్తం చేశారు. 2022లో యూనైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంటల్ అసెంబ్లీ విడుదల చేసిన కెమికల్ పఫలైజర్ అండ్ హెల్త్ అనే నివేధికలో ఈ అంశాన్ని పొర్కొందని తెలిపారు. ఈ అంశంపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని అహార, పోషణ పదార్థాల విభాగం ద్వారా మరింత లోతుగా పరిశోధనలు నిర్వహిస్తామని అల్దాస్ జానయ్య తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ పదవుల కోసం అప్లికేషన్ల స్వీకరణ

జనగామ జిల్లా ప్రతినిధి,జనవరి 04(నమస్తే ఉదయం): జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ పదవుల కోసం డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో, ఏఐసిసి, టీపీసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) పదవుల కోసం అప్లికేషన్లు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి అబ్జర్వర్స్‌గా రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి బైకాని లింగం యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా లోని జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాల నుండి డీసీసీ కమిటీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, కార్యదర్శులు, జిల్లా అధికార.ప్రతినిధి, కార్యవర్గ సభ్యులు వంటి వివిధ పదవుల కోసం జిల్లాలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ రాజకీయ నేపథ్యం, అనుభవం, సీనియారిటీ ఆధారంగా దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్, అబ్జర్వర్స్ మాట్లాడుతూ డీసీసీ కమిటీ ఏర్పాటు కోసం అనుసరించనున్న ముఖ్య మార్గదర్శకాలు జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్మాణంలో అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించేలా సామాజిక సమతుల్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వనున్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఉ



డీసీసీలో ప్రాతినిధ్యం కోసం దరఖాస్తు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

ద్యమాలు, ధర్నాలు, ఆందోళనలలో చురుకుగా పాల్గొన్న క్రియాశీలక నాయకులకు ప్రాధాన్యం ఇస్తారన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించనున్నారు. మహిళలకు 20ఉ25 శాతం ప్రాతినిధ్యం తప్పనిసరిగా కల్పిస్తూ డీసీసీ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీలో 60 శాతం వరకు 60 ఏళ్ల లోపు యువ నాయకులకు అవకాశం ఇవ్వాలని ఏఐసిసి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణ, అనుభవం, సీనియారిటీతో పాటు భవిష్యత్‌లో పార్టీ బలోపేతానికి పనిచేసే సామర్థ్యాన్ని కూడా పరిగణలోకి తీసుకొని ఎంపిక జరగనుందన్నారు. ఈ అప్లికేషన్లను ఏఐసిసి, టీపీసీసీ మార్గదర్శకాల ప్రకారం పరిశీలించి, పూర్తి పారదర్శకతతో జిల్లా కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేస్తామని అబ్జర్వర్స్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మనారాయణ నాయక్ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగాల కళ్యాణి, కావ్య శ్రీ, జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు గనిపాక మహేందర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జాఫర్ షరీఫ్, జమల్ షరీఫ్, పిన్నింటి నారాయణ, మేకల సమ్మయ్య, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు, సురేష్ నాయక్, గిరగాని కుమారస్వామి, లింగాల నర్సిరెడ్డి, నూకల బాల్ రెడ్డి, వగలబోయిన యాదగిరి గౌడ్, ధర్మారపు బిక్షపతి, మేడ శ్రీనివాస్, కొత్త కరుణాకర్ రెడ్డి, ధర్మ గోవర్ధన్, ఆర్టిఏ మెంబర్ అభి గౌడ్, దిశా సభ్యులు బక్క శ్రీను, ఆలేటి సిద్దిరాములు, వంగాల మల్లా రెడ్డి, బోట్ల నర్సింగ్, లింగాల వెంకట్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పుస్తక ఆవిష్కరణ లో పాల్గొన్న కవులు, కళాకారులు

## వెంకటరాజయ్య తపన జనగామ సాహిత్య మాగాణిలో చిరస్మరణీయం

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 04(నమస్తే ఉదయం): డాక్టర్ వెంకటరాజయ్య తపన జనగామ సాహిత్య మాగాణిలో చిరస్మరణీయమని పలువురు కవులు కళాకారులు అన్నారు. జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో దివంగత రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య యాది సభ,cజనగాం తపనc కవితా సంకలనంలో వారు మాట్లాడారు. యాది సభకు అయిలా సోమనర్సింహచారి, జనగాం తపన పరిచయసభకు జి.కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... వెంకటరాజయ్య సామాజ వికాసానికి జీవితమంతా తపన పడ్డారని అన్నారు. జనగామ జిల్లా కవులను ఏకతాటిపైకి తెచ్చిన వంద కవిత తో సంకలనం చేయడం జనగామ సాహిత్య చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అబశ్రీశ్రీ ఈ సందర్భంగా కవులకు తపన పుస్తకాన్ని అందజేశారు. పుస్తకాన్ని తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ పరిచయం చేశారు. తొలుత వెంకట రాజయ్య కు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమ నిర్వహణ, సమన్వయ కర్తగా డాక్టర్ వేముల సదానందం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, విశిష్ట అతిధిగా నెల్లుట్ల రవీందర్ రావు, ఆత్మీయ అతిధులు పెసరు లింగారెడ్డి, మోతె సురేందర్ రెడ్డి, లగిశెట్టి ప్రభాకర్, పెట్లోజు సోమేశ్వరాచారి, పొట్టబత్తిని భాస్కర్, కోక్కొండ జగదీశ్వరి, కొట్టె శ్రీలత, మంతెన వీరనర్సయ్య, కొలిపాక బాలయ్య, పానుగంటి రామమూర్తి, జోగు అంజయ్య, కడకంచి పాపయ్య, రేణుకుంట్ల మురళి, నక్క సురేష్, ఈ పుస్తకాన్ని అంకితం చేస్తున్న తాటికొండ వీర మల్లయ్య, తాటికొండ పెద్దన్న వారి సతీమణి స్వర్ణ, రాజయ్య సోదరి రచ్చ ఉపేంద్ర, చింతకింది తిరుపతి, మహాలక్ష్మ కుటుంబ సభ్యులు, రంగరాజు ప్రసాద్ స్వాగతం, వందన సమర్పణ గడ్డం మనోజ్ కుమార్ చేశారు.



## కాలుష్యంపై తేల్చకుంటే ఎన్నికలు బహిష్కరిస్తాం

### దోమడుగు గ్రామస్తుల సంచలన నిర్ణయం

పటాన్ చెరు, జనవరి 4 (నమస్తే ఉదయం): తమ గ్రామాన్ని పట్టిపీడిస్తున్న హెటిరో పరిశ్రమ కాలుష్య సమస్యపై ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా దోమడుగు గ్రామస్తులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం దోమడుగులో కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్లు మద్ది బాల్ రెడ్డి ,మంగయ్యల అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో, సమస్య పరిష్కారం అయ్యే వరకు రాబోయే మున్సిపల్ ఎన్నికలను బహిష్కరించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో కోకన్వీనర్ జయమ్మ, మరియు గ్రామస్తులు లేవనెత్తిన ప్రధానాంశాలుగా ఓట్లు వేయబోము, ఎన్నికలకు దూరంగా ఉంటాం: అనే తీర్మానం చేసారు. ఆరోగ్యం కంటే, మా పిల్లల భవిష్యత్తు కంటే మాకు ఓట్లు ముఖ్యం కాదని ,పన్నెండేళ్లుగా అధికారులు, పాలకులు హామీలు ఇవ్వడమే తప్ప, హెటిరో వంటి కల్తీ పరిశ్రమల కాలుష్యం నుండి తమకు విముక్తి కలిగించలేదని, అందుకే ఈసారి ఎన్నికల ప్రక్రియకే దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాంc అని గ్రామ రైతు ప్రతినిధులు స్పష్టం చేశారు. 2012లో కాలుష్యం నిరూపితమైనా, నేటికీ నల్లకుంట చెరువు గులాబీ రంగులోనే ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఆరోపించారు. (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) జోక్యం చేసుకున్నా, ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసినా పరిస్థితిలో మార్పు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో క్యాన్సర్, కిడ్నీ వ్యాధులు పెరుగుతున్నా పట్టించుకోని పాలకులకు బుద్ధి చెప్పడమే ఈ ఎన్నికల బహిష్కరణ ముఖ్య ఉద్దేశమని కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా కొన్ని డిమాండ్లతో కూడిన సమాచారాన్ని పత్రికా ప్రకటన లో విడుదల చేశారు. అందులో హెటిరో డ్రగ్స్ యూనిట్-1 ఇతర కాలుష్య కారక పరిశ్రమలను వెంటనే మూసివేయాలి. 2025లో సేకరించిన నీటి నమూనాల ల్యాబ్ రిపోర్టులను వెంటనే బహిరంగపరచాలి. కాలుష్య బాధితులకు తక్షణమే వైద్య సదుపాయాలు , నష్టపరిహారం అందించాలి. రైతులకు 2012 నుండిఇప్పటిదాకా ప్రతి సంవత్సరం లెక్కగట్టి నష్ట పరిహారం చెల్లించాలి. గ్రామంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరికి గాలి, నీరు కాలుష్యం, వాయుకాలుష్యం వల్ల జరిగిన నష్టాన్ని లెక్కగట్టి పరిహారం చెల్లించాలని అందులో పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టి పి జె ఏ సి సంగా రెడ్డి జిల్లా చైర్మన్ వై అశోక్ కుమార్ హాజరై మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు, మహిళలు, యువకులు మరియు పోరాట కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, cకాలుష్యం పోయే వరకు - ఓటు వేసే ప్రసక్తే లేదుc అంటూ నినదించారు.



## ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం మాత్రం చూపాలి: శ్రీనివాస్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( కుషాయిగూడ డివిజన్, ఈసీఐఎల్ ) జనవరి 04 ( నమస్తే ఉదయం ):- ఈసీఐఎల్ పరిసర ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని ఆటో డ్రైవర్ల యూనియన్ నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి గారిని ఈసీఐఎల్ ఆటో యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసీఐఎల్ పరిసర ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు. ఆటో స్టాండ్‌ల ఏర్పాటు, ట్రాఫిక్ ఇబ్బందుల పరిష్కారం, ప్రయాణికుల సౌకర్యాలు తదితర అంశాలపై ఎమ్మెల్యేకు విన్నవించినట్లు తెలిపారు. అనంతరం ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే బండారు లక్ష్మరెడ్డి శాలువాతో సత్కరించినట్టు వారు వెల్లడించారు. యూనియన్ నాయకుల అభ్యర్థనలకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఆటో డ్రైవర్ల సంక్షమానికి ఎల్లప్పుడూ తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఈసీఐఎల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు, కార్యదర్శి, ఇతర నాయకులు పాల్గొన్నారు.



ఆర్య వైశ్య క్యాలెండర్ ఆవిష్కరణ

## జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో 2026 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 04(నమస్తే ఉదయం): జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో 2026 సంవత్సర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జనగామ పట్టణంలోని ఓం సాయి గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యతే సంఘ బలమని, ఐక్యంగా ముందుకు సాగినప్పుడే సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలపడగలమని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్య సమాజాన్ని ఒక్క తాటిపైకి తీసుకువచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, సంఘాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రానున్న కాలంలో ఆర్యవైశ్య సమాజానికి మరింత గౌరవం, గుర్తింపు తీసుకువచ్చే విధంగా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కోకల లింగయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు మహంకాళి హరిచంద్రగుప్త, ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు, రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మదశీశెట్టి వరూధిని, గంగిశెట్టి అనూజ, గన్ను కలావతి, చారగొండ్ల ప్రసాద్, కూరలా ఉపేందర్, లిరిల్, పబ్బ సంతోష్, గట్టు రాధాకృష్ణ, ముక్కా ప్రకాష్ గట్టు వెంకటేశ్వర్లు, గజ్జి సంతోష్, తమ్మి ాలంషవతీం, గంగిశెట్టి మనోజ్ కుమార్, అరుగుల శ్రీనివాస్, శంకర్ లింగం,శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సాంప్రదాయాల పరిరక్షణలో మహిళల పాత్ర గణనీయం

### బొంతు శ్రీదేవి యాదవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( చర్లపల్లి డివిజన్ ) జనవరి 04 ( నమస్తే ఉదయం ):- సాంప్రదాయాల పరిరక్షణలో మహిళల పాత్ర గణనీయమైన స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. ఆదివారం చర్లపల్లి డివిజన్‌లోని ఈసీ నగర్‌లో ఆంధ్రజ్యోతి నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొని పోటీలో వేసినవి ముగ్గులను తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంప్రదాయాల పరిరక్షణలో మహిళల పాత్ర గణనీయమైనదని అన్నారు. ముగ్గుల పోటీల్లో విజయం సాధించిన మహిళలకు కార్పొరేటర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం పాల్గొన్న మహిళలు, చిన్నారులు స్థానిక ప్రజలతో స్నేహపూర్వకంగా అందరిని పలకరించారు. సంప్రదాయాల పరిరక్షణలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కుటుంబ సభ్యులు , పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## బాలికలు.. మహిళల భద్రతే లక్ష్యం

### జిల్లా వ్యాప్తంగా షీ టీమ్ ప్రత్యేక అవగాహన

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 4(నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల్ జిల్లాలో బాలికల భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గద్వాల్ షీ టీమ్ అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో గద్వాల పట్టణంలోని గవర్నమెంట్ గర్ల్స్ బీసీ హాస్టల్ లో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, పబ్లిక్ ప్రదేశాలలో ఎదురయ్యే ప్రమాదాలు, వాటిని ఎలా గుర్తించాలి, వాటినుంచి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు సవివరంగా వివరించారు. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, స్కూళ్లు, కళాశాలలు వంటి జనసంచార ప్రాంతాల్లో మహిళలను వేధించే వ్యక్తులను గుర్తించడంలో షీ టీమ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వేధింపులకు గురయ్యే సందర్భంలో విద్యార్థులు ఎటువంటి సంకోచం లేకుండా వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712670312 ను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఇట్టి విధముగా కాల్ చేసిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచుతాము అని తెలిపారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకున్నట్లు షీ టీమ్ తెలిపింది. జిల్లా పోలీస్ శాఖ బాలికలు, మహిళల భద్రత, గౌరవ పరిరక్షణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా విస్తరించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ శేషన్న, పి.సి.లు హనుమంతు, యశ్వంత్, దివ్య వాణి, హాస్టల్ వార్డెన్ ప్రమీల, స్టాఫ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు అర్హత సాధించిన వశిష్ట పాఠశాల విద్యార్థులు

పటాన్ చెరు, జనవరి 4 (నమస్తే ఉదయం): విద్యార్థుల్లో గణిత శాస్త్ర విభాగంలో ప్రతిభను వెలికి తీయడం కోసం నిర్వహిస్తున్న అబాకస్ పోటీ పరీక్షలు సంగారెడ్డి జిల్లా సదాశివ పేటలో ఆదివారం నిర్వహించారు. విశ్వం ఎడ్యుటెక్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్ పోటీలకు సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, సిద్దిపేట జిల్లాల నుంచి 68 పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన వశిష్ట పాఠశాల బొల్లారం శాఖ విద్యార్థిని జి దీక్షత రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. అబాకస్ పోటీల్లో అర్హత సాధించిన దీక్షత కు విశ్వం ఎడ్యుటెక్ సంస్థ నిర్వాహకులు, సదాశివ పేట మండల విద్యాశాఖ అధికారి శంకర్, వశిష్ట పాఠశాల నిర్వాహకులు నాగులపల్లి లోకనాథం అభినందించారు.

# తెలంగాణ ఉద్యమకారుల హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలి:చీమ శ్రీనివాస్ రావ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 04 ( నమస్తే ఉదయం ):- తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్. ఛీమ శ్రీనివాస్ రావు పిలుపుమేరకు మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ లోని ప్రొ. జయశంకర్ ప్రాంగణంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఉద్యమకారుల పురం ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి, మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జి పుట్నాల కృష్ణ ల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షులు డా.చీమ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఉద్యమకారుల ఆవేదనను, ఉద్యమకారుల ఫోరం కృషిని అసెంబ్లీలో ప్రస్తావించిన బీజేపీ పక్ష నేత నిర్మల్ శాసనసభ సభ్యులు శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి కి కృతజ్ఞులు తెలిపారు. సానుకూలంగా స్పందించిన టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు దన్యవాదాలు తెలియజేశారు. కానీ సానుకూల స్పందనలు ఉద్యమకారుల హామీలపై స్పష్టమైన ప్రకటన చేసి కార్యాచరణ ప్రారంభించే వరకు ఈ రిలే నిరాహార దీక్షలు రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా జరుగుతాయని వెల్లడించారు . మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ డిల్లీ నుండి వీడియో కాల్ ద్వారా ఈ నిరాహార దీక్షకు తన సంగీభావం తెలిపినట్లు చెప్పారు. టియుజేఏసీ, టిపీఎస్ ఉద్యమకారులు కూడా హాజరై ఈ దీక్షకు మద్దతు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో దయానంద్, పుట్నాల కృష్ణ, మంద శోభన్ బాబు, డోలి సుధీర్, మొకాటి రాంబాబు, కొంతం యాదిరెడ్డి, దొమ్మటి కిరణ్ కుమార్ రావు, రాజుగౌడ్, లక్ష్మణ్ యాదవ్, జగన్ యాదవ్, జ్యోతి, నస్రీన్ సుల్తానా, జ్యోతి రెడ్డి, నాగ జ్యోతి, శ్యామల, తెలంగాణ నలుమూలల నుండి వివిధ సంఘాల నాయకులు, నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## నీలహళ్లిలో అక్రమంగా మట్టి తరలింపు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 4(నమస్తే ఉదయం)ధరూర్ మండలంలోని నీలహళ్లి గ్రామ రెవెన్యూ శివారులో గల ప్రభుత్వ భూమి నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిలో జేసీబీలను ఉపయోగించి ట్రాక్టర్ల సహాయంతో అక్రమార్కులు మట్టి ని తరలించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. అక్రమార్కులు నిర్భయంగా పట్టపగలే మట్టిని కొల్లగొట్టి విధ్వంసం సృష్టిస్తున్నా రెవెన్యూ అధికారులుగానీ, పోలీసు అధికారులుగానీ పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.



## వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు: జిల్లా

### దినేష్ కుమార్ అసిస్టెంట్

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 4(ప్రధాత ఉదయం) మెడికల్ షాపుల నిర్వాహకులు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా దినేష్ కుమార్ అసిస్టెంట్ హెచ్చరించారు. ఆదివారం డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ హెచ్చరించారు. అంజుమ్ అబిధా ఆదేశానుసారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా దినేష్ కుమార్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఎస్. వినయ్, మొహమ్మద్. రఫీ, ఎ. రష్మి , విశ్వంత్ రెడ్డి జోగులాంబ గద్వాల్ జిల్లాలో మానోపాడ్, ఉండవెల్లి , ఎర్రవల్లి మండలాల్లో జాయింట్ తనిఖీలు చేసారు. అందులో బాగం గా తొమ్మిది మందుల షాపుల్లో ఉల్లంఘనలు గుర్తించారు. సేల్‌బిల్స్, ప్రిస్క్రిప్షన్ లేకుండా హైగర్ యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్ సేల్స్ చేసారు. సంబంధించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఒక మెడిషియల్ షాప్ లో ఫిజిషియన్ శాంపిల్స్ కూడధరికై. అందుకు గాను తనిఖీలు నిర్వహించి షో కాజ్ నోటీసు జారి చేశారు. తదుపరి విచారణ జెరిపాక తగ్గ చేర్యాలు తీస్తాం అని జోగులాంబ గద్వాల్ జిల్లా ఇంచార్జి డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్. వినయ్ తెలియజేసారు. ఈ తనిఖీలలో భాగంగా మొత్తం 9 మెడికల్ షాపులపై తనిఖీలు నిర్వహించగా, సంబంధిత రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయ వివరాలను పరిశీలించారు. లైసెన్స్ నిబంధనలు పాటిస్తున్న విధానాన్ని కూడ అధికారులు పరిశీలించారు.ు

## డ్రగ్ రహిత ఎల్లమ్మబండగా తీర్చిదిద్దుదాం

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



కూకట్ పల్లి, జనవరి 4 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ లో మేరా యువభారత్ సభ్యులు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ నేతృత్వంలో మత్తు పదార్థాల అవగాహన కొరకు యువ చైతన్య యాత్రను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సబ్ ఇన్ స్పెక్టర్ అప్పారావు, నాయకులు రవీందర్ రావు, నర్సింగ్ యాదవ్, దుర్గ ప్రసాద్, జిల్లా గణేష్ కృష్ణం రాజు, స్రవంతి, సయ్యద్, మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ డ్రగ్ రహిత ఎల్లమ్మబండ గా తీర్చిదిద్దడానికి శాయశక్తుల కృషి చేస్తాం అన్నారు. గంజాయి మహమ్మారి వలన నిర్వీర్యం అవుతున్న యువత జీవితాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నది అన్నారు. అలాగే యువత సేవ మార్గాన్ని ఎంచుకొని సమాజ సేవలో ముందుండటానికి ప్రయత్నం చేస్తే చెడు ఆలోచనల నుండి మంచి మార్గంలోకి రావచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రెహమాన్, యూత్ సభ్యులు రామకృష్ణ, సందీప్, సాయి కృష్ణ రెడ్డి, అశోక, బాలు యాదవ్, నాగరాజు, రవి, సురేష్, చాంద్ పాషా, భరత్, శ్యాంసన్, సాయి, పెద్ద ఎత్తున యువత, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## భరత్ నగర్ హరిహర క్షత్రంలో లక్ష తులసీ అర్చన

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్

కూకట్ పల్లి, జనవరి 4 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల భరత్ నగర్ హరిహర క్షత్రంలో ఆదివారం నిర్వహించిన లక్ష తులసీ అర్చన కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి, వి.కే. రావు, పవన్ రెడ్డి, సాంబ శివారెడ్డి, మనోహర్ రెడ్డి, సాయిరెడ్డి, బళ్లారి విజయ్, సురేష్, నాగరాజ్, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, జనవరి 4 (మెట్రో ఉదయం) సమస్యలు ఏవైనా ఎంత పెద్దవైన వాటి పరిష్కారమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్లో ఆదివారం స్థానికుల ఆహ్వానం మేరకు సమస్యలపై అయన పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యంగా కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు కాలనీ పరిధిలో ఉన్న దాదాపు 80% పార్కు స్థలాలు కబ్జా అయ్యాయని ప్రజలు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనే హైడ్రా ఇన్స్పెక్టర్ తో రమేష్ ఫోన్లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా లేఅవుట్ పరిధిలోని పార్కు స్థలాలు అన్నింటిలో ఆక్రమణలను తొలగించి ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పించాలని రమేష్ హైడ్రా అధికారులకు సూచించారు. మౌలిక సదుపాయాలైన రోడ్లు, వీధిదీపాలు, తాగునీటి సమస్యను కూడా పరిష్కరిస్తామని కాలనీవాసులకు ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ లో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొని విజేతలకు రమేష్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### ఘనంగా బండల మల్లన్న జాతర మహోత్సవం

పటాన్ చెరు, జనవరి 4 (నమస్తే ఉదయం): మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీక అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు.





## నిఖాలో పాల్గొన్న గ్రామ నాయకులు

కొత్తకోట, జనవరి 4(నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణంలో రాయల్ ప్యాలస్ లో జరిగిన రామకృష్ణాపురం గ్రామానికి చెందిన ఎండి నజీర్ కుమారుడు ఎండి నయుం నిఖా కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొని వధువును ఆశీర్వదించారు. వధువు ఎండి నయీమ్ ను ఆశీర్వదించిన వారిలో మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎం వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎం యుగంధర్ రెడ్డి, గ్రామ మైనారిటీ నాయకులు హబీబ్, రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు , పెద్దలు గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

# వెనిజులాపై అమెరికా దురాక్రమణను ఖండించండి

### వెనిజుల దేశ అధ్యక్షుడు మధురో దంపతులను వెంటనే విడుదల చేయాలి

### జిల్లా వ్యాప్తంగా రేపు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు



జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 04(నమస్తే ఉదయం): వెనిజులాలోని వివిధ ప్రదేశాలపై అమెరికా బాంబు దాడి చేయడం అక్రమంగా వెనిజులా దేశ అధ్యక్షుడు మధురో దంపతులను అక్రమంగా అరెస్టు చేసి అమెరికా జైల్లో నిర్బంధించడాన్ని సీఐటీయూ జనగామ జిల్లాకమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో రాపర్తి రాజు మాట్లాడుతూ వెనిజులాలో అధికార మార్పు తీసుకురావటానికి, మధురో ప్రభుత్వాన్ని అస్థిరపరచటానికి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గత కొన్ని వారాలుగా అమెరికా వెనిజులా చుట్టూ తన సైనిక నావికా దళాలను సమీకరించిందన్నారు.. అమెరికా దురాక్రమణను వెంటనే ముగించాలని, కరేబియన్ సముద్రం నుండి తన దళాలన్నింటినీ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మధురో దంపతులను అక్రమంగా అరెస్టు చేసి అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంపు పైశాచిక ఆనందం పొందుతున్నారని వెంటనే వారిని విడుదల చేయుటకు ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవలన్నారు. వెనిజులాలో చమురునిక్షపాలు ఆ దేశ సంపద కొల్లగొట్టేందుకే అమెరికా దురాక్రమణ చర్యలకు పాల్పడుతుందని, తీవ్రంగా విమర్శించారు లాటిన్ అమెరికాను శాంతి ప్రాంతంగా ప్రకటించాలి. దేశాల అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకోవడానికి అనుమతించకూడదని. అమెరికా దురాక్రమణను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఒక తీర్మానాన్ని ఆమోదించాలి. వెనిజులాపై తన దురాక్రమణను వెంటనే ఆపడానికి అమెరికాపై అంతర్జాతీయ ఒత్తిడి పెంచాలని సీఐటీయూ డిమాండ్ చేస్తోందన్నారు. భారత ప్రభుత్వం ఈ దాడులను ఖండిస్తూ వెంటనే ప్రకటన చెయ్యాలన్నారు. జనవరి 5 (నేడు) జిల్లావ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రాలు పని ప్రదేశాలలో వెనిజులా పై అమెరికా సామ్రాజ్యవాదం దురాక్రమణ చర్యను ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు నిరసనకార్యక్రమంలో సిఐటియు వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రామకృష్ణ కాలనీలో గత 40 సంవత్సరాలుగా అభివృద్ధి పనులను విజయవంతంగా నిర్వహిస్తున్నాం

### రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి



కూకట్ పల్లి, జనవరి 4 (నమస్తే ఉదయం) గత 40 సంవత్సరాలుగా రామకృష్ణ కాలనీలో వివిధ అభివృద్ధి పనులను విజయవంతంగా నిర్వహిస్తున్నామని రామకృష్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల పనిచేసే వివిధ కార్మికులకు ప్రతి సంవత్సరం శాలువాతో సన్మానించి మెమొంటో, బహుమతులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి, కార్యదర్శి రామచంద్రరావు మాట్లాడుతూ రామకృష్ణ కాలనీలో గత 40 సంవత్సరాల నుంచి వివిధ ప్రభుత్వ అధికారులు, కార్మికులు ఎంతో విజయవంతంగా పనులు నిర్వహిస్తున్నారని, అలాంటి కార్మికులను మేము సన్మానించడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్, చంగల్రెడ్డి, శ్రీధర్ రావు, లక్ష్మనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, కిషోర్, పురుషోత్తం, కె.వి. రావు, రవి కిరణ్, నరేందర్ రెడ్డి, సునీల్ పటేల్, రాఘవేందర్, ప్రత్యేకంగా కిరణ్ పంతులు విచ్చేసి కేక్ కట్ చేసి కార్మికులకు అందజేశారు. ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం ఈ కాలనీలో ఎంతో శుభకారణంగా ఉంటుందని కిరణ్ పంతులు తెలియజేశారు. కాలనీకి కార్మికులు మాకు బలంమని, ప్రజలు మా బలగంగా భావిస్తూ ఎంతో విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సోదరులకు, సోదరీమణులకు, కాలనీవాసులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733